BHARATH SAMACHAR DIGITAL

15, డిసెంబర్ 2025, సోమవారం భారత్ సమాచార్

అభివృద్ధిలో మీడియా పాత్ర కీలకం



భారత్ సమాచార్, సంగారెడ్డి జిల్లా: ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య సమస్యల పరిష్కారానికి వార్త పత్రికలు వారధిగా నిలుస్తాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పీ.చంద్రారెడ్డి అన్నారు. సోమవారం బొల్లారంలో నవ భూమి దినపత్రిక 2026 క్యాలెండర్‌ను మా అంబి మహిళా సేవా సమితి సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వం దృష్టికి ప్రజా సమస్యలు తీసుకువచ్చి పరిష్కారమయ్యే విధంగా పత్రికలు నిలుస్తున్నాయని అభినందించారు. అభివృద్ధిలో మీడియా పాత్ర ఎంతో కీలకమైంది అన్నారు. ఈ సందర్భంగా నవభూమి దినపత్రిక రిపోర్టర్ నరసింహారెడ్డి చంద్రారెడ్డిని, నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నరసింహరాజు, స్థానిక నాయకులు దీనానాద్, యువజన నాయకులు ఇమ్రాన్, మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు దుర్గాదేవి, ప్రమీల, పరం శీలాదేవి, ఆశ తదితరులు పాల్గొన్నారు.

© 2025 Bharath Samachar